



నిత్యాన్నదానానికి లక్ష విరాళం



ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విశాఖకు చెందిన పోతరాజు కుటుంబం గురువారం లక్షా 116 రూపాయలను వితరణగా అందజేసింది. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఆలయ అధికారులకు అందజేసి నిత్యాన్నదాన పథకానికే ఖర్చు చేయాలి సూచించింది. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు. ఎఈఓ సతీష్ మల్లిక్, పిఆర్ఓ నాగభూషణం నాయక్, రవి, గోపాల్, శ్రీనాథ్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

టిటిడి నుండే ప్రక్షాళన మొదలు పెడతా..!

- ఆలయం ముందు రాజకీయ దుర్భాష వ్యాఖ్యలు సహించం
- ఐదేళ్లలో భ్రష్టుపట్టించారు..
- రాష్ట్ర సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి- తిరుమల:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సతీమణి భువనేశ్వరి, కుమారుడు, ఏపీ మంత్రి లోకేష్, కోడలు బ్రహ్మిణి, మనవడు చి.దేవాన్ష్‌తో కలిసి గురువారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ముఖ్యమంత్రి ఆలయంలోకి ప్రవేశించారు. మహద్వారం వద్దకు చేరుకోగానే జేఈవోలు అర్చకులు కలిసి ఇస్తికఫాల్ స్వాగతం పలికారు.శ్రీవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రికి స్వామివారి శేషవస్త్రాన్ని అందించారు. తరువాత రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం, డైరీ, క్యాలెండర్, అగరబత్తులు, పంచగవ్య ఉత్పత్తులను జేఈఓ వీరబ్రహ్మం అందించారు. అనంతరం ముఖ్యమంత్రి శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీబేడి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని, అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. తర్వాత తిరుమల పెద్ద జీయర్‌స్వామి మఠానికి వెళ్లి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. సిఎం వెంట దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి కరికాలవలవన్, తిరుపతి కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, కొత్తగా ఎన్నికైన పార్లమెంటు, శాసన సభ, శాసనమండలి సభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో సీఈవో ఎస్వీబీసీ షణ్ముఖ్ కుమార్, సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈ 2 జగదీశ్వర్ రెడ్డి, సీపీఆర్వో డాక్టర్ టీ.రవి, డిప్యూటీ ఈవోలు లోకనాథం, హరీంద్రనాథ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టిటిడి నుండే ప్రక్షాళన మొదలు పెడతా..!

టీటీడీ నుంచి ప్రక్షాళన మొదలుపెడతామని సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయాన్ని వెల్లడించారు.



తిరుమలలో మీడియాతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇక పరదాలు కట్టే కార్యక్రమాన్ని మానుకోవాలని అన్నారు. గురువారం ఉదయం తిరుమలలో శ్రీవారి దర్శించుకున్న తర్వాత సీఎం చంద్రబాబు తొలిసారి మీడియాతో మాట్లాడారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రబాబు మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి అని, తమ కులదైవం వేంకటేశ్వరుడు, ఆయన దగ్గరే సంకల్పం చేసి కార్యక్రమం మొదలెడుతానని తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో అంచెలంచెలుగా ఎదిగానని, శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు వచ్చే సమయంలో బాంబ్ బ్లాస్ట్ జరిగినా నా కులదైవమే నన్ను కాపాడాడని గుర్తు చేసుకున్నారు. దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏటా తిరుమలలో అన్నదానం చేయించడం అనవాయితీ అని, తిరుమల పవిత్రమైన దివ్యక్షేత్రమని, ఈ క్షేత్రాన్ని అపవిత్రం చేయడం భావ్యం కాదని అన్నారు. తిరుమలలో ఉంటే వైకుంఠంలో ఉన్నట్లు భావన ఉంటుందని అటువంటి తిరుమలను ధనార్జన కేంద్రంగా మార్చారని, విపరీతమైన రేట్లు, బ్లాక్ మార్కెట్‌లో టికెట్ల విక్రయం ఉండకూడదని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రీనరీ పెంచామని, గంజాయి, అన్యమత ప్రచారం, మద్యం, మాంసం అంటూ విచ్చలవిడిగా గత ప్రభుత్వం వ్యవహరించిందని అన్నారు. ఇష్టానుసారం తమకు నచ్చిన వారికి పదవులు ఇచ్చారని, పెళ్లిళ్ల పేరంటాలకు స్వామివారిని అమ్మే ప్రయత్నం చేశారని, ఎర్ర చందనం స్మగ్లర్లు సీట్లు ఇచ్చారని ఆరోపించారు. దృఢ సంకల్పంతో చెడును అణచి వేస్తామన్నారు. శ్రీవారి ఆశీస్సులు తీసుకొని పరిపాలన సాగించాడని వచ్చా.. శ్రీవారి సన్నిధిలో రాజకీయం మాట్లాడటం సబబు కాదని, దొంగలే దొంగ దొంగ అంటూ గత ప్రభుత్వంలో వ్యవహరించారని విమర్శించారు. నేరాలు చేసి తప్పించుకోవాలంటే వదిలిపెట్టం.. నేరం వేరే వాళ్లపై వేయడానికి ప్రణాళికలు వేసిన నేరస్తుడికే శిక్ష వేస్తామని అన్నారు.

'టీటీడీ నుంచి ప్రక్షాళన మొదలు పెడతానని, తప్పు చేసిన వారిని శిక్షించాలని, పరదాలు కట్టే కార్యక్రమాన్ని మానుకోవాలని అన్నారు. ప్రజలపై అపారమైన విశ్వాసం, గౌరవం ఉందని, దేశ విదేశాల నుంచి వచ్చి ఓటు వేసి తమ బాధ్యత తెలుగు ప్రజలు తీర్చుకున్నారిని, తాను 5 కోట్ల ప్రజా మనిషిని అందరి వాడినని అన్నారు. ఇన్నాళ్లు వాస్తవాలను చెప్పలేని దుస్థితిని మీడియా ఎదుర్కొందని, కేసులు పెట్టి భయపెట్టే పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేదని అన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజాపాలన సాగుతోందని, ప్రజలందరికీ న్యాయం చేస్తామని, 5 సంవత్సరాలు జరిగిన నష్టం, 30 ఏళ్లు రాష్ట్రం వెనక్కువెళ్లిందన్నారు. ప్రజలు ప్రభుత్వంతో భాగస్వామి కావాలని, పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్రం బాగుండాలని, అమరావతి, పోలవరం నిర్మాణం చేపట్టాలని తిరుమల వెంకటేశ్వర స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఇది చారిత్రాత్మక విజయం, దేశ చరిత్రలో ఇదే మొదటిదని, భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉండాలని, దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో ఉండాలని అందుకు ఆర్థిక అసమానతను అధిగమించాలని అన్నారు. ఇది ప్రభుత్వ విధానాల వల్ల మాత్రమే సాధ్యం అవుతుందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చేసిన అనంతరం ప్రపంచ దిగ్గజాలు హైదరాబాద్‌కు వచ్చాయని, భారత దేశంలోని కుటుంబవ్యవస్థ ప్రపంచానికే ఆదర్శమన్నారు. ప్రపంచంలో భారతీయులు అగ్రస్థానంలో ఉండగా అందులో తెలుగు వారు 35 శాతంకు పైగా ఉన్నారని, రెండవ ఆర్థిక రిఫార్మ్స్ తానే తీసుకొచ్చానని, మొబైల్ ఫోన్ ఇప్పుడు నిత్యావసర వస్తువుగా మారిపోయింది. సంపద సృష్టించి.. వచ్చిన సంపద పేదవాడికి ఇచ్చే కార్యక్రమం చేపట్టాలని అన్నారు.

శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి




తిరుపతి సిటీ: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం కుటుంబ సమేతంగా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం ఎదుట టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి మొక్కుకున్న అనంతరం నారా చంద్రబాబు నాయుడు దంపతులు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి, వేద ఆశీర్వాదం చేశారు. అనంతరం జేఈవో వీరబ్రహ్మం అమ్మవారి ప్రసాదాలు, వస్త్రం అందచేశారు.



రంగనాయకుల మండపంలో కుటుంబంతో సిఎం చంద్రబాబు

చంద్రబాబుకు ఘన వీడ్కోలు

రేణిగుంట: రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని తిరుగు పయనమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సాదర వీడ్కోలు లభించింది. గురువారం మధ్యాహ్నం 12.22 గంటలకు రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న సిఎంకు సాదర వీడ్కోలు లభించింది. రేణిగుంట విమానాశ్రయం వెలుపల ఉన్న ప్రజలను ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మధ్యాహ్నం 12.36 గంటలకు విజయవాడకు కుటుంబసభ్యులతో కలిసి తిరుగు ప్రయాణమయ్యారు. అనంతపురం రేంజి డీఐజీ షిమోషి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పి హర్షవర్ధన్ రాజు, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మాజీ ఎమ్మెల్యేలు ఎస్సివి నాయుడు, సుగుణమ్మ, వరప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.



సిఎం చంద్రబాబుకు ఘన వీడ్కోలు పలికిన కలెక్టర్

ఎన్‌సిసి పూర్వవిద్యార్థుల గుర్రపు స్వారీ



ప్రజాశక్తి - క్యాంపస్ : స్థానిక పశువైద్య కళాశాలలోని 2ఏ ఆర్మీ రెజిమెంట్‌కు చెందిన ఎన్‌సిసి పూర్వ క్యాడెట్ల హ్యాక్ రైడ్- 2024 పేరుతో సమీపంలోని అటవీ ప్రాంతంలో హార్స్ రైడింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి మాట్లాడుతూ పూర్వపు విద్యార్థుల ఔట్రిచ్‌లో భాగంగా 15 మంది ఎన్సీసీ పూర్వపు క్యాడెట్లు ఈ హార్స్ రైడింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్న ఎన్‌సిసి విద్యార్థులకు అందించిన దేశభక్తి, విలువలతో కూడిన క్రమశిక్షణ ఎప్పటికీ మరువలేరన్నారు. అటవీ ప్రాంతంలో క్రాస్‌కంట్రీ జాయ్ రైడ్ చేసేందుకు అధికారుల అనుమతి తీసుకొని నిర్వహించామని వారు వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్‌సిసి తిరుపతి విభాగం పూర్వపు విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

స్థానికులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే ఆరణి



ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: జనసేన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇంటి వద్ద సందడి కొనసాగుతున్నది. రాయలసీమలో అత్యధిక మెజార్టీతో గెలిచిన ఆరణి శ్రీనివాసులను అభినందించెందుకు అన్నివర్గాల ప్రజలు వస్తుండటంతో ఆయన నివాసం గురువారం సాయంత్రం కోలాహలంగా మారింది. మున్సిపల్ అధికారులు, డాక్టర్ శివశంకర్‌తో స్విమ్స్ డాక్టర్లు, ఎంఆర్.పల్లి మాజీ సర్పంచ్ మమత, తిరుమల టిడిపి అధ్యక్షులు రాజు యాదవ్ నేతృత్వంలో తిరుమల వాసులు కలిసి అభినందనలు తెలిపారు. తిరుమల సమస్యలను రాజు యాదవ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వైసిపి నేతలు తిరుమలలో తొలగించిన సంఘమిత్రలను తిరిగి కొనసాగించాలని రాజు యాదవ్ కోరారు. అలాగే అనధికారికంగా పెట్టిన తట్టలు, అనుమతిలేని హాకర్ లైసెన్స్ రద్దుచేసి తిరుమలవాసులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. తిరుమలలో వైసిపి నేతలు చేసిన అన్ని అక్రమాలు వెలికి తీసి తిరుమలవాసులకి అండగా నిలబడతామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట ఇచ్చారు.

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్

స్థానిక భవాని నగర్‌లోని బాబాజీ అనుగ్రహ సేవా ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎస్.ఎం.ముబారక్ భాను, ట్రస్టీ ఎస్.ఎం. రెహమాన్, మేనేజర్ ఎస్.మహమ్మద్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ధ్యానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహిళలకు చీరలను, అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ముబారక్ భాను మాట్లాడుతూ ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పేదలకు వస్త్ర, అన్నదానం చేయడం సంతృప్తిని ఇస్తోందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ధ్యానాన్ని తమ జీవితంలో నిత్య కార్యక్రమంగా మార్చుకోవాలన్నారు.

'హంస' ఎన్నికలు ఏకగ్రీవం



ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ (హంస) శ్రీకాళహస్తి తాలూకా ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఏపీ హంస అసోసియేషన్ శ్రీకాళహస్తి తాలూకా సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. ఆ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజా ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇ.నాగరాజ (చీఫ్ ఫార్మాసి ఆఫీసర్, శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి), ఉపాధ్యక్షులుగా పి.జయలక్ష్మి (పిహెచ్సి కెవిబి పురం), బి.కే.విజయ కుమారి (హెడ్ నర్సు, శ్రీకాళహస్తి ఏహెచ్), గంగమ్మ (ఏర్పేడు పీహెచ్సీ), జె.సుభాషిణ (ఎల్‌డి కంప్యూటర్, ఎంపేడు), కార్యదర్శిగా పి.గౌరి (పిహెచ్‌ఎన్ కాసరం, పీహెచ్సీ) ఎన్నికయ్యారు. కోశాధికారిగా ఎ.ముఖేష్ నాథ్ (సీనియర్ అసిస్టెంట్, పీహెచ్సీ కోవనూరు), ప్రచార కార్యదర్శిగా లీలా ప్రసాద్, మహిళా కార్యదర్శిగా డి.లతా, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఖాదర్ బీ, సంయుక్త కార్యదర్శులుగా కె.మధుమోహన్, భానుప్రకాష్, ఏ.కామాక్షి, మణెమ్మ, సభ్యులుగా టి.ఆశోక్, ఎన్.జ్యోతి, ఎస్.ఫర్జానా, రేవతి, భారతి, కే.సంధ్యలు ఎన్నికయ్యారు. హంస జిల్లా అధ్యక్షులు రాజా మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం అందరూ ఏకమవ్వాలన్నారు. సంఘావిష్కరణ నుండి తోడుగా నిలుస్తున్న వైద్యారోగ్య ఉద్యోగులు, నిజాయితీపరులు ఉద్యోగుల డిమాండ్ల సాధనలో నిర్విరామంగా సేవలందించగలిగిన వారికి మాత్రమే కార్యవర్గంలో అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. వైద్యఆరోగ్యశాఖలో వైద్య సిబ్బంది సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. వైద్య ఉద్యోగులకు అండగా ఏపీ హంస రాష్ట్ర, జిల్లా, తాలూకా కార్యవర్గాలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- తిరుపతిటౌన్

తిరుపతి నగరంలోని తిలక్‌రోడ్డులోని శ్రీసాయి సుధా కంటి ఆసుపత్రిలో గురువారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించినట్లు శ్రీసాయి సుధా కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి తెలియజేశారు. ఈసందర్భంగా డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్యశిబిరంలో సుమారు 50 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే వ్యాధి గురించి వారికి అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందన్నారు. మధుమేహం ఉన్న వారిలో డయాబెటిక్ రెటినోపతి అనే కంటివ్యాధి వస్తుందని, ఇలాంటప్పుడు రక్తంలో చెక్కరస్థాయిలు రెటీనాలోని రక్తనాళాలను దెబ్బతిస్తాయని తెలిపారు. రెటీనా అనేది కంటి లోపల భాగంలో కాంతి సెన్సిటివ్ భాగమని, డయాబెటిక్ రెటీనోపతి ప్రారంభదశలో దృష్టి సారించగలిగితే నివారించగలుగుతామని అన్నారు. డయాబెటిస్ ఉన్నవారు ప్రతి 3 నెలలకు ఒకసారి తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటూ మధుమేహవ్యాధిని అదుపులో ఉంచుకున్నట్లయితే డయాబెటిక్, రెటీనోపతి బారిన పడకుండా కంటి చూపు కోల్పోకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. హాస్పటల్ సిబ్బంది చిట్టెమ్మ, హిమ బిందు, మహేష్ సునీత పాల్గొన్నారు.



కంటి వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ సుధారాణి

దేపూరు భారతికి విద్యాదాత సిహెచ్ సాంబయ్య స్మారక అవార్డు



ప్రజాశక్తి- క్యాంపస్: గుంటూరులోని బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నమయ్య కళా వేదికపై ఆత్మీయ ఆర్ట్స్ థియేటర్, సాంబయ్య స్మారక పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో సాంబయ్య 30వ వర్ధంతి, 15వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతికి విద్యాదాత సిహెచ్ సాంబయ్య స్మారక అవార్డు అందజేసి సత్కరించటం జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ భాస్కరరావు సభకు అధ్యక్షత వహించారు. వైస్ ఛాన్సలర్ భారతి విద్యారంగంలో చేసినటువంటి కృషికి, పరిశోధనలు బోధనలు, ఆమె అందుకున్న అవార్డులు, వైస్ ఛాన్సలర్గా చేసినటువంటి అభివృద్ధి పనులకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పయ్యావుల పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న సేవలో బొజ్జల

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తిరుమల వెంకన్నను గురువారం దర్శించుకున్నారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు రేణిగుంట విమానాశ్రయంలో సాదరస్వాగతం పలికిన సుధీర్ రెడ్డి తిరుమలలో బస ఏర్పాట్లను దగ్గర నుండి చేశారు. అనంతరం వెంకన్నను దర్శించుకుని రేణిగుంట విమానాశ్రయం వద్ద చంద్రబాబుకు వీడ్కోలు పలికారు. సుధీర్‌తో పాటు బొజ్జల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఘన వీడ్కోలు పలికిన ఎస్సీవీ



శ్రీకాళహస్తి: తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానశ్రయానికి చేరుకోగా ఎస్సివి నాయుడు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి ముక్కంటి తీర్థ ప్రసాదాలను, జ్ఞాపికలను అందజేశారు. చంద్రబాబుకు ఇష్టదైవమైన వెంకన్న విగ్రహాన్ని బహుకరించారు. ఎస్సీవీతో పాటు స్కిట్ మాజీ ఛైర్మన్ గురుదశరథన్ పాల్గొన్నారు.

పొన్నారావుకు అగ్రపీఠం.. సీఎం చంద్రబాబు హామీ

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఏర్పేడు మండల సీనియర్ టిడిపి నేత, ఆ మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ నైనారు పొన్నారావు గురువారం రేణిగుంట విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు పొన్నారావును ఆప్యాయతగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటిదాకా టిడిపి వెన్నంటే ఉన్న పొన్నారావుకు నామినేటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సముచిత స్థానం కల్పిస్తామంటూ చంద్రబాబు భరోసా ఇచ్చారు. డాక్టర్ నైనారు పొన్నారావు ఇప్పటికే శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ రేసులో ఉన్నారు. తాజాగా చంద్రబాబు పొన్నారావుకు భరోసా ఇవ్వడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

సీఎం పర్యటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన

డీఎస్పీలను తొలగించండి

తిరుపతి అర్బన్ ఎస్పీకి టిడిపి ఫిర్యాదు



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన సందర్భంగా బుధవారం పోలీసులు వివరించిన తీరు సక్రమంగా లేదని ఇద్దరు డీఎస్పీలు, ఎస్సై చర్యలు తీసుకోవాలని తిరుపతి అర్బన్ ఎస్పీకి టిడిపి తిరుపతి నగర అధ్యక్షులు చినబాబు ఫిర్యాదు చేశారు. తిరుమల గాయత్రి అతిథి భవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవడానికి వచ్చిన తిరుపతి టిడిపి నేతలు పట్ల దురుసుగా ప్రవర్తించిన డిఎస్పి మనోహరాచారి, డిఎస్పీ పైడేశ్వరరావు, ఎస్సై శివాజీ వైసీపీకి అనుకూలంగా వ్యవహరించిన వారని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన కూడా వైసిపి అనుకూలంగా పనిచేసిన వారిని బదిలీ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును పలకరించడానికి వచ్చిన టిడిపి నేతలపై దురుసుగా దౌర్జన్యం చేయడమే కాకుండా నెట్టివేశారని పేర్కొన్నారు. ఈ విషయంపై టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ చంద్రబాబు కూడా ఫిర్యాదు చేసినట్టు వెల్లడించారు.

బడి మానేసిన పిల్లలను గుర్తించాలి

ఏఎల్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీధర్


పిల్లలు, తల్లిదండ్రులతో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ శ్రీధర్

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి బడిలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరి చొరవ అవసరం అని ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ శ్రీధర్ అన్నారు. గురువారం ప్రగతి సంస్థ సహకారంతో ఏర్పేడు మండలంలోని చిందేపల్లి, నచ్చనేరి, కుమ్మర మిట్ట గ్రామాలను సందర్శించారు. పలు పాఠశాలలోని రిజిస్టర్లు, విద్యార్థుల సంఖ్య తదితర అంశాలను పరిశీలించారు. మూడు గ్రామాలలోని చైల్డ్ లేబర్, డ్రాప్ అవుట్స్‌లతో మాట్లాడి చదువు ప్రాముఖ్యతను తెలిపి, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని తెలిపారు. పిల్లలందరినీ తిరిగి బడికి పంపేలా చేస్తామని తెలిపారు. ఎక్కడైతే చదువుకునే పిల్లలు ఉండి టీచర్లు లేరో అక్కడ కొత్త టీచర్లను కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమానికి ప్రగతి సిబ్బంది శిరీష, సురేష్ పాల్గొన్నారు.

తొలి రోజే 30 మంది విద్యార్థుల చేరిక


ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: వేసవి సెలవుల తరువాత అన్ని పాఠశాలలు తొలి రోజు గురువారం పున: ప్రారంభమైయ్యాయి. తొలి రోజు మండలంలో 30 మంది విద్యార్థులు చేరినట్లు అధికారులు తెలిపారు. విద్యాకానుక కిట్లను విద్యార్థులకు అందజేసినట్లు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామణయ్య తెలిపారు. మిగిలిన కిట్లును శుక్రవారం కూడా అందజేస్తామని వివరించారు. ఉన్నత విద్యా



ప్రమాణాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చదువు చెప్పడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

కేంద్ర మంత్రులను కలిసిన రామిరెడ్డి

ప్రజాశక్తి-క్యాంపస్: నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన కేంద్ర మంత్రులను ఉన్నత విద్యాసంస్థల అధ్యాపక సంఘం అధ్యక్షులు ప్రొ.వైవి రామిరెడ్డి గురువారం ఢిల్లీలో ఏపీశాఖ తరపున కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భూపతి



రాజు శ్రీనివాస వర్మని కలిసి అభినందనలు తెలిపారు. వారిని రామిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విభజన చట్టంలోని హామీల మేరకు రాష్ట్రంలోని విశ్వవిద్యాల యాలు, ఉన్నత విద్యా సంస్థల అభివృద్ధికి నిధుల మంజూరుకు సహకరించాలని కోరారు.

మంత్రిని కిలిసిన ఎమ్మెల్యే దంపతులు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ దంపతులు గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.



క్రైం కార్నర్

బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని మంగళం ఆర్టీసి డిపోకు చెందిన బస్సు ఢీకొని తుడా క్వార్టర్స్‌లోని రాస్ వృద్ధాశ్రమంలో ఉంటున్న పి.సుందరయ్య అనే వృద్ధుడు తీవ్రగాయాల పాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వృద్ధాశ్రమంలో ఉండే తోటి వృద్ధులు తెలిపిన వివరాల మేరకు.. సుందరయ్య గత ఆరు నెలలుగా రాస్ వృద్ధాశ్రమంలో ఉంటున్నాడన్నారు. గురువారం ఉదయం 9గంటలకు తిరుపతి రూరల్ పరిధిలోని అవిలాల గ్రామంలో ఉన్న తన కోడుకు, కూతుళ్ళ వద్దకు వెళ్ళి వస్తానని, మధ్యాహ్నం సమయానికి తిరిగి వచ్చేస్తానని చెప్పి వెళ్లాడు. అవిలాల నుండి తిరిగి ఆటోలో వచ్చిన సుందరయ్య మంగళం డిపో స్టేజీ వద్ద దిగి రోడ్డు దాటుతుండగా మంగళం డిపోకు చెందిన బస్సు సుందరయ్యను ఢీకొంది. ఈ ప్రమాదంలో సుందరయ్య కాళ్లు, చేతులకు తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. వృద్ధాశ్రమం నిర్వాహకులు చికిత్స నిమిత్తం తిరుపతి రూయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సుందరయ్య ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం.

గంజాయి విక్రేతలు అరెస్ట్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ షేక్ వలి తెలిపారు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం మైసూర్‌కు చెందిన జె.హెచ్.భరత్(22), యలాహంకకు చెందిన కార్తీక్ అంజన్‌కుమార్(23) తిరుపతి చంద్రగిరి 150బైపాస్ రోడ్‌లోని రామానుజు పల్లి సర్కిల్ సమీపంలోని ఓ హోటల్ వద్ద అనుమానంగా తిరుగుతుండగా ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. వారి వద్ద రూ.7500 విలువైన ఒకటిన్నర కేజీ గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించామన్నారు. నిందితుల అరెస్టుకు సహకరించిన సిబ్బందిని ఆయన అభినందించారు.

అంతర్రాష్ట దోపిడి దొంగల అరెస్టు

- 25లక్షలు విలువైన సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: కరుడుగట్టిన అంతరాష్ట్ర దోపిడీ దొంగలు ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.25లక్షలు విలువైన సొత్తులు స్వాధీనం చేసుకున్నట్లు క్రైమ్ డీఎస్పీ రవికుమార్ తెలిపారు. స్థానిక క్రైమ్ స్టేషన్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడు మిడిలి గుడళ్లూరుకు చెందిన మగేష్ మణికంట(43), వెస్ట్ గోదావరికి చెందిన తంగేలముడి గ్రామానికి చెందిన షేక్ అలీ మోహిద్దిన్(38) వీరిద్దరూ ఇళ్లల్లో చోరీలు చేసే వారిని, పాత నేరస్తులైన వీరుపై జిల్లా ఎస్పీ ఆదేశాలతో నిఘా పెట్టామన్నారు. అలిపిరి–చెర్లోపల్లి రోడ్డులోని వేదిక్ యూనివర్సిటీ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇరువురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ముద్దాయి మగేష్ మణికంట తిరుపతి, నారాయణవనం, వెంకటగిరి, రేణిగుంటలలో దొంగతనాలు చేసి సుమారు 50కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. షేక్ అలీ మోహిద్దీన్ సుమారు 40కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. ఇతనిపై నిడదవోలు పోలీస్‌స్టేషన్‌లో డీసీ షీట్ ఉందని వివరించారు. వీరిని అదుపులో తీసుకొని వీరు వద్ద నుంచి రూ.25లక్షల విలువైన, సుమారు 400గ్రాముల బంగారు నగలు, 2.25కేజీల వెండి ఆభరణాలు, సోనీ కంపెనీ 41" ఇంచిల టీవీ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు స్పష్టం చేశారు. కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన సిబ్బందిని అభినందిస్తూ జిల్లా ఎస్పికి సిబ్బందికి రివార్డుల నిమిత్తం ప్రతిపాదనలను పంపనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిఐలు వెంకటరమణ, రామకృష్ణ, ఎస్ఐలు, క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శునకాల నివారణకు చర్యలు తీసుకోవాలి

జనసేన నేత నాగార్జున

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలో కుక్కల బెడద అధికంగా ఉందని తక్షణమే నివారణకు చర్యలు తీసుకోవాలని జనసేన నేత నాగార్జున అధికారులను కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ జెండా మాన్ వీధి ఎక్సటెన్షన్ నందు కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆ ప్రాంతంలోనే పాఠశాలలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థులు రాకపోకల సమయంలో కుక్కలు దాడి చేసే


వీధుల్లో స్వైరవిహారం చేస్తున్న కుక్కలు

అవకాశం ఉందన్నారు. ముందస్తు జాగ్రత్తగా కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను కోరారు.

కంటి వైద్యశిబిరానికి అనూహ్య స్పందన

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరం



ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి సీతారామనాయుడు చెప్పారు. పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ వెంకటేశ్వర అరవింద్ ఐ హాస్పిటల్ సహకారంతో

అనూహ్య స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. వైద్యులు సూచించిన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు చేయించాల్సిన వారిని గుర్తించారు. అదేవిధంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

విస్తృతంగా సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-నాయుడుపేట: టీడీపీ నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షులు పనబాక భూలక్ష్మీ సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



విసృతంగా నిర్వహిస్తున్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురంలో ఈ నెల 5న తిరుమలశెట్టి అంకయ్య కిడ్నీ వ్యాధితో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సేవా సమితి సభ్యులు పనబాక గంగబాబు సేవా సమితి నిధులతో అంకయ్య అంత్యక్రియలు చేపట్టారు. అలాగే గురువారం అంకయ్య ఉత్తరక్రియలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పనబాక గంగాబాబు మాట్లాడుతూ శ్రీనివాసపురంలోని గిరిజనులు కలుషిత తాగునీటిని తాగడం వల్ల కిడ్నీ వ్యాధి ప్రబలి వేటగిరి చెంచమ్మ, వేటగిరి పోలమ్మ, బూదూరు రమాదేవి, సత్తెటి రామయ్య మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కలుషిత తాగునీటి కారణంగా తుపాకుల చిన్నయ్య పక్షవాతం వ్యాధితో బాధపడుతున్నాడని తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి ఆ గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించి గిరిజనుల ప్రాణాలను కాపాడాలని కోరారు.

ఎస్వీయూలో నిరుద్యోగుల సంబరాలు

ప్రజాశక్తి-క్యాంపస్: ఏపీ సీఎంగా ప్రమాణస్వీకారం చేపట్టిన చంద్రబాబు గురువారం మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఎస్వీయూలో



రూ.4వేలకు పెంపు వంటి నిర్ణయాలు శుభపరిణామాలుగా అభివర్ణించారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్కే నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. 16,347 పోస్టులతో డీఎస్సీ ప్రకటించడం సంతోషదాయకమని వారు తెలిపారు. అలేగా అన్న క్యాంటీన్, రైతుల పాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ పాకనాటి హరికృష్ణయాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పరిశోధకులు రమేష్, చిట్టిబాబు వెంకటేశ్వర్లు నాయుడు, విద్యార్థులు భీష్మన్న, శ్రీరామ్, సోమేశ్, బషీర్, రామంజి, రమేష్, రఘు, పెద్దయ్య, లక్ష్మన్న, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

'మా అన్నను కాపాడండి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వద్ద మే14వ తేదీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నానిపై జరిగిన దాడి కేసులో తన అన్న అప్పన్నగిరి సుధాకర్ రెడ్డిని తిరుమలలో హనుమాన్ మాల ధారణలో ఉండి భోజనం చేస్తున్న వ్యక్తిని కుట్రపూరితంగా అన్యాయంగా ఈ కేసులో ఇరికించి జైలు పాలు చేశారని, తన అన్నను కాపాడాలని సీఎం చంద్రబాబుకు హరిత వినతి పత్రాన్ని అందజేశారు.


సిఎం చంద్రబాబుకు వినతి పత్రాన్ని ఇస్తున్న హరిత

తిరుమల పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబుకు రేణిగుంట విమానాశ్రయంలో ఈ మేరకు ఆధారాలతో సహా హరిత చంద్రబాబుకు వివరించి మొరపెట్టుకున్నారు. హరిత ఇచ్చిన వినతి పత్రాన్ని తీసుకొన్న చంద్రబాబు జిల్లా కలెక్టర్‌కు అందించారు.

ఈఏపిసెట్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: ఈఏపిసెట్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. గురువారం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం అభినందనీయం అన్నారు. స్టడీ సర్కిల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్వేష్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో 7247వ ర్యాంక్, ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో 1194వ ర్యాంక్, సుష్మ రాష్ట్ర స్థాయిలో 8835వ ర్యాంక్, ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో 1551వ ర్యాంక్,



విష్ణువర్ధన్ రాష్ట్ర స్థాయిలో 9136వ ర్యాంక్ సాధించారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో 10వేల లోపు 3ర్యాంక్‌లు, 20వేల లోపు 6ర్యాంక్‌లు, 25వేల లోపు 14ర్యాంక్‌లు, 35వేల లోపు 39ర్యాంక్‌లు, 50వేల లోపు 75ర్యాంక్‌లు మొత్తం 152మంది ర్యాంక్‌లు సాధించారన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, కమలాకర్, మునిరాజా, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగనీయొద్దు..

అధికారులతో ఎమ్మెల్యే భానుప్రకాష్


ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: పుత్తూరు పట్టణ ప్రజలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్ అధికారులకు సూచించారు. గురువారం పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి, డీఏఈలు, సిబ్బంది కలిసి ఎమ్మెల్యేను ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ అభివృద్ధి పనులు ఏదీ ఆపకుండా సజావుగా జరిపించాలని సూచించారు. పారిశుద్ధ్యంపై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. నందిమంగళంలో తాగునీరు కలుషితమైన విషయంగా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. అదేవిధంగా బుధవారం చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా విజయవాడలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను టీడీపీ నాయకులు ఏలుమలై, శ్రీశైలం మాజీ ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వడమాలపేట జెడ్పీటీసీ మురళీరెడ్డి, సుబ్రమణ్యం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని అక్కడ సన్మానించారు.

వైభవంగా సరస్వతి దేవి హోమం

- హోమంలో పాల్గొన్న చంద్రగిరి ప్రజలు, విద్యార్థులు

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): చంద్రగిరిలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో గురువారం సరస్వతీ దేవి హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా చంద్రగిరిలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు, హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాఠశాలల విద్యార్థులే కాకుండా, ఇతర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల ఛైర్మన్ హితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు సరస్వతీ


సరస్వతి పూజా కార్యక్రమంలో యాజమాన్యం, విద్యార్థులు

దేవి అనుగ్రహం ఉండాలనే ఉద్దేశంతో పూజ, హోమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి ఏడాదిలానే పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు. విద్యార్థులు సైతం ఏకాగ్రతతో విద్యను అభ్యసించి, అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్యను బోధించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి తీసుకురావాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి పునాదులు వేస్తాం..

- రెవెన్యూలో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించను..
- అధికారులకు ఎమ్మెల్యే పులివర్తి నాని దిశానిర్దేశం..

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలం వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కాలువల పూర్తి నివేదిక సిద్ధం చేసి వ్యయాన్ని అంచనా వేస్తే అభివృద్ధికి పునాదులు వేస్తామని ఎమ్మెల్యే పులివర్తి నాని మండల పరిషత్, రెవెన్యూ, ఆర్అండ్‌బి అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో మూడు శాఖల అధికారులతో నాని సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నుంచి శ్రీనివాసమంగాపురం వరకు ఉన్న రోడ్డు అధ్వాన్నంగా ఉందని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అర్హులైన ముస్లింలకు ఇంటి స్థలాలు, రైతుల పట్టా పాస్



పుస్తకాలు పంపిణీ చేయాలని అలాగే పెండింగ్ ఉన్న రెవెన్యూ భవన నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైయ్యాని విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా స్కూల్, కళాశాలలో బెంచీల మరమ్మత్తుల చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. గతం గురించి అనవసరమన్న ఆయన ప్రజలు ఏ సమస్యతో వచ్చినా రెవెన్యూ అధికారులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. తన పేరు చెప్పి ఎవరైనా వస్తే విషయాన్ని తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. 'నేను అవినీతికి పాల్పడనని, అలాగే అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని' ఆయన స్పష్టం చేశారు. ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా అధికారులు తమ విధులు నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో చర్చించారు. వారి సూచనలు, సలహాలు తీసుకున్నారు. అందరూ కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళు దామని సహకరించాలన్నారు.

కల్లుగీత కార్మికులకు సంక్షేమ నిధులు మంజూరు చేయాలి

- టిడిపి జిల్లా గౌడ్ సాధికార సమితి అధ్యక్షులు బుస్సా నాగరాజు గౌడ్



ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: కల్లుగీత కార్మికులకు సంక్షేమ నిధులు మంజూరు చేయాలని టిడిపి జిల్లా గౌడ సాధికార సమితి అధ్యక్షులు బుస నాగరాజు గౌడ్, రాష్ట్ర గౌడ్ సాధికార సమితి అధ్యక్షులు రేఖ సుధాకర్ గౌడ మంగళగిరిలో గురువారం టిడిపి నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవం ముగిసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు నాడు గీత కార్మిక సంఘం అధ్యక్షులు మంగళగిరి కార్యాలయంలో టిడిపి నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి గీత కార్మికులకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రావాల్సిన ప్రభుత్వ పథకాలు గురించి, మద్యం షాపులో గీత కార్మికులకు రాయితీతో మద్యం షాపులు కేటాయించాలని దీనిపై ప్రభుత్వ పెద్దలతో చర్చించి గౌడ కల్లు గీత కార్మికులకు తగు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగ రాజు గౌడ, కొత్తపల్లి రెడ్డప్ప గౌడ, లేబాకుల మురళి గౌడ, యస్ నారాయణ స్వామి, భుజగేంద్ర పాల్గొన్నారు.